



# సన్మాన సభ

పార్కు. పార్కులో రెండు ఎండిపోయిన మొక్కలు. ఆ మొక్కల మధ్య పగుల్తూ పగుల్తూ వున్న ఒక సిమెంటు బెంచి. ఆ బెంచి మీద రెండు ...లు. దేశాల గురించి, ప్రపంచం గురించి బాధ పడిపోతూ లవర పడిపోతున్న వాళ్లలాగా ఆ ఇద్దరూ రేడియోలో వస్తున్న వార్తలు వింటున్నారు. అన్నివార్తల మాటకేంగాని, ఒక వార్త మాత్రం ఆ ఇద్దర్లో విశేషంగా ఆకర్షించింది.

ఆ వార్త - ఎవరో ఒక గొప్ప కవికి సత రం జరిగిన వార్త. మంత్రులు, రాజకీయ వే లు, ప్రముఖులు, కవులు, రచయితలు ఎందరో చ్చి ఆయన్ని ఘనంగా శ్లాఘించి, ఇంకా ఎన్నో పుస్త కాలు, గ్రంథాలూ రాయాలని ఆకాంక్షించారు లు వాలు కప్పి, దండలు వేసి ఘనమైన పర్సు య నకి బహుకరించారు. అటువంటి వార్త చే ఆక ర్షింపబడ్డ ఆ పార్కుబెంచి పెద్దమనిషి పేరు లా మరిళ్ల పెదలింగరామమూర్తి. అతనో రచ యిత 'లింగర్తి' అనే కలంపేరు గలవాడు. గే లు రాసి పత్రికల్లో అచ్చు వేయించుకున్న డు. పన్నెండు గేయాలు, రెండు కథలూ ప కల్లో

రాగా, ఇంకో ఎనభైరెండు గేయాలు, హారు కథలూ ఆయన దగ్గర "నిల్వ" వున్నాయి. టిల్లో ఎక్కువ భాగం పత్రికలనుంచి తిరి ...నవి, తక్కినవి ఏ పత్రికలకు వెళ్లాలా అని ఎదురు చూస్తున్నవి. అవీ ఇవీ అన్నీ కలిపి, ఓ ...దంగా ముద్రించి ప్రఖ్యాతి సంపాయించాలని లింగర్తి ఆశ. రేడియోలో వచ్చిన సన్మానవార్త, ఆ ఆశా బీజానికి రెండు చెంబుల నీళ్లుపోసి, ...పెడు ఎరువు వేసింది!

"శంకరం! విన్నావా ఆవార్త?" ... అడి గాడు లింగర్తి.

"ఏవార?"

"ఆ ప్రసిద్ధ రచయితకి సత్కారం, సన్మానవార్త"

"విన్నాను"

"నాకు జరగదేమిటయ్యా అలాంటిది?"


"జరుగుతొంది. దానివెనుక అర్థబలం, అంగబలం వుండాలి."

"వుండాలంటే?"

"కృషి చెయ్యాలి"

"ఎలా?"

"నీ గొప్పదనం నలుగురికీ తెలిసేలా చేసు



# కాపి కొండలరావు

కోవాలి. నువ్వు గొప్పవాడివని నమ్మించాలి"

"మరి, నేను గేయాలూ కథలూ రాసిన వాణ్ణేగదా. ఆగొప్పదనం నాకు లేదంటావా శంకరం?"

"ఎందుకులేదూ- నీ అదృష్టం అలా వుంది. గానీ గొప్పవాడన్నవాడు ఓ కథరాస్తే చాలు - ఒక్కగేయం రాస్తేచాలు. వాల్మీకి ఎన్ని గ్రంథాలు రాశాడు గనక? వ్యాసుడు? - ఊరికే వేలకి వేలు రాయనక్కర్లేదయ్యా. ఒక్క గ్రంథమో ఒక్క కథో రాసి పేరు, ప్రసిద్ధీ సంపాయించేచ్చు'

"పత్రికల్లో వచ్చిన నారెండు కథలూ చదివిన వాళ్లు బాగానే వున్నాయన్నారు. గేయరచయితగా నాపేరు నాకుండనే వుంది."

శంకరం తన కళ్లజోళ్లోంచి, లింగర్తి సూక్ష్మంగా చూశాడు.

"లింగర్తీ! నీకు సన్మానం జరగాలి. అంతేగా"

"అంతే"

"నాకొదిలిపెట్టు. నువ్వేం కలిగించుకోకు నాకు ఆ అనుభవం లేకపోయినా, దీంతో సంపాయిస్తాను."

"అంతే" అని అమితాశ్చర్యపోయాడు లింగర్తి. ఆవెంటనే రంగుల్లో కలకూడా కన్నాడు. ఏనుగు, దానిమీద తను, ఘనసన్మానం, పెద్దలు, జనం....అంతా కోలాహలం! కల కరిగిన తర్వాత చూస్తే, శంకరం నవ్వుతూ కనిపించాడు.

ఆ మర్నాడు -

శంకరం ఓ పదిమందిని కలిసి, వాళ్లందర్నీ కలిపి, కమిటీ అన్నాడు. "లింగర్తి సన్మాన సంఘం" అని ఆ కమిటీకి పేరుపెట్టాడు. తను కార్యదర్శినన్నాడు. "మన వూరి రచయిత. మనం సన్మానించకపోతే ఎలా!" అని అందర్నీ ఒప్పించి, విరాళాలు వసూలు చెయ్యాలని కమిటీతో చెప్పాడు. సై అంటే సై అంది-కమిటీ. పది మంది కమిటీవాళ్లు మర్నాడు కలిశారు. పథకాలు వేశారు. కార్యక్రమం రాశారు. లింగర్తి రచనలతో సావెనీరు వెయ్యాలన్నారు. సన్మానంలో పర్సు ఇవ్వాలనీ, కనీసం పదివేలయినా పర్సులో వుండాలనీ తీర్మానించారు. సభాధ్యక్షుడిగా ప్రధానమంత్రి దగ్గర్నుంచి ప్రయత్నిస్తే, రాష్ట్రమంత్రో, కనీసం ఎమ్మెల్యే అయినా దొరక్క పోడన్నారు.

ఊళ్లో వున్న హైస్కూలు మైదానంలో సన్మానసభ. తేదీ ఏర్పాటు చేశారు. కమిటీవాళ్లు ఊళ్లో విరాళాలు కోసం తిరుగుతూ వుంటే, లింగర్తి ఆనాడు తను ఏం మాట్లాడాలో, ఎలా కృతజ్ఞతలు చెప్పాలో, అని ఉపన్యాసం తయారు చేసుకుంటున్నాడు. కొన్నిగేయాలు కూడా చదివి, సభికుల్ని రంజింపజెయ్యాలని తన రచనల్లోని పాతిక గేయాల్ని ఎన్నుకున్నాడు.

విరాళాలు పెదజల్లడానికి ఊరి పెద్దలు మూర్ఖులు కారు. లింగర్తి ఎవడన్నారు. మనవూరికి ఏంచేశాడన్నారు. నాలుగు గేయాలు, రెండు కథలూ రాస్తే సన్మానమేనా - అని నిలదీసి అడిగారు. ఎవరికో, మీరు సన్మానం చేస్తుంటే, మేమెందుకు డబ్బివ్వాలి - అని అడిగారు. శంకరం కాళ్లావేళ్లా పడి, "ఏదో పెద్దకార్యం భుజాల మీద పెట్టుకున్నాం. నలుగురూ నాలుగు చేతులూ వేస్తేగాని, పూర్తి కాదు" అని బతిమాలడం మొదలుపెట్టాడు. కొందరు పదీ, కొందరు పదకొండు, కొందరు పాతికా - అలా ఇచ్చారు. అన్నింటికీ విరాళాల పుస్తకంలో రశీదులు రాసి, థాంక్స్ అంటూ చింపి, అందించారు.

"మన ఊరొక్కటే లాభంలేదు. చుట్టుపక్కల వున్న వూళ్లన్నీ తిరగాలి. లింగర్తిగారి గొప్పదనం గురించి చెబుతూ, అక్కడకూడా వసూళ్లు చేస్తేనేగాని సభ అతివైభవంగా జరిగిందనీ, అపూర్వం అనీ, జయప్రదం అనీ పత్రికలవాళ్లు రాయరు" అన్నారు కమిటీ వాళ్లు ఏక కంఠంతో. అవునంటే అవునన్నారు. ఆ కంఠాలే. ఒక్కో కమిటీ మెంబరూ వీలైనన్ని విరాళ పుస్తకాలు తీసుకుని, ఒక్కో గ్రామం బయల్దేరారు. నాలుగురోజుల్లో అంతా కలిశారు. ఊళ్లువెళ్లడానికి. ఉండడానికీ, రావడానికీ శంకరానికి అకౌంట్లు ఇచ్చారు. "విరాళాలు చేతికొస్తే మీఖర్చులు మీరు తీసుకుందురుగాని


”అన్నాడు శంకరం. కమిటీవాళ్లంతా, విరాళా పుస్తకాలు అయా వూళ్లోని పెద్దల కిచ్చావ వాళ్లు వసూలు చేసి పుస్తకాలు, సొమ్మూ తెస్తా చెప్పారు. ఉన్న వూళ్లో శంకరం చెమటోడు విరాళాలకోసం, చందాలకోసం ఇల్లిల్లూ అర్థి వుంటే, తక్కినవాళ్లు పల్లెలూ, గ్రామాలూ గడం ఆరంభించారు. పులకించిపోతున్న లిం ఈలోపల, వసూళ్లు ఎలా వున్నాయనీ తనకి పర్సు బరువు ఎంతవుంటుందనీ, కూలీల్ని లా, తనే మోసుకెళ్లగలడా అనీ, దండలు పూ లతో వుంటాయా - చమ్కీలతో వుంటాయా తన సహధర్మచారిణిని కూడా సన్మానంలో కూ బెట్టవచ్చునా అనీ, ఆమెకేదైనా చీర, జాకెట్టు రా అనీ, తనకి కప్పేశాలువా కాశ్మీరుదా, కుమారిదా అనీ - శంకరాన్ని వేధిస్తూనే వున్నా

'ఆహ్వాన పత్రిక' తయారైంది. ఊళ్లో ఒక ప్రెస్సుపెద్ద - ఉచితంగా ప్రింట ఇచ్చాడు - దానికయే కాగితం ఖర్చు కవి భరించమన్నాడు. కమిటీ అతన్ని అభినంది, సావనీరు కమిటీ అధ్యక్షుడిగా వుండవ అతనూ ఉంటానన్నాడు. సావనీరుకు ప్రకట కావాలనీ, అవి వుంటే సన్మానం మరింత వై కాగలదనీ వాటికోసం తిరగసాగారు. సా లింగర్తి గురించి, ఔత్సాహికులూ అభిమా వ్యాసాలు రాసి అందజేశారు. ప్రతి చిన్న వాడు, పెద్ద షాపువాడూ ఇంతో అంతో 'ప్రక

ఇచ్చారు - సొమ్ములు సావనీరు రాగానే ఇస్తాం' అని వాగ్దానాలు చేశారు.

సన్మానసభ నాలుగు రోజులుందనగా, కమిటీ మీటయ్యింది - ఎంత వసూలయిందీ, ఎలా ఖర్చు పెట్టాలీ - అని. అందరూ వసూళ్లు రా నే చెప్పారు. "ఊరిపెద్దలకి పుస్తకాలు ఇచ్చాం గదా, వాళ్లేవచ్చి సొమ్ము పుస్తకాలు అందజేస్తాం అని చెప్పారు" అని చెప్పారు. శంకరం కూడా అట్టే లేదన్నాడు. కాస్తకాస్త వసూలవుతున్నా తిరగడా నికీ దానికీ ఖర్చయిపోతూనే వుందన్నాడు సన్మా నం నాడు సభాలంకరణకీ మైకులకీ శా వాకీ డబ్బు కావాలి - ఏం చెయ్యాలనుకున్నా . "ఆ డబ్బంతా వసూళ్లు కాగానే ఇచ్చేదాం. ంతలే దన్నా ఊళ్లలోని పెద్దలు సన్మానం నాటి మధ్యా న్నానికయినా వస్తారుకదా - ఎంతొస్తే అంత పర్సు లో పెట్టి లింగర్తి గారికి అందజేస్తాం" అన్నారు ఏకగ్రీవంగా.

ఈలోగా కొన్ని చిల్లర ఖర్చులున్నాయి. మైకు లవాడికి అడ్వాన్సు, లైట్లు వాడకి అడ్వాన్సు, ఆరోజు సాయంకాలం కమిటీ మెంబర్ల పార్టీ - వీటికేం చెయ్యాలి మరి? - అనుకున్నా . "ఏం భయంలేదు. ఇవాళనుంచి ప్రతిఇంటికీ వెళదాం. 'ఇంటికో పువ్వు' అన్నారు. ఎవరెంత ఇస్తే అంత! అది చాలు" అనుకున్నారు. "బయల్దేరండి అంటే బయల్దేరండి" అన్నారు. ఆహ్వాన పత్రికలు తీసు కుని కమిటీవాళ్లు ఊరుమీద పడ్డారు. కనిపించిన




ప్రతివాళ్లకీ ఆహ్వాన పత్రికలు అందివ్వడం, ఎంతిస్తే అంత ఇమ్మని అడగడం! ఐదు, ఆరు, రూపాయి, పావలా - అలా ఎంత ఇస్తే అంతా వసూలు చేశారు. తన కోసం తన సన్మానం కోసం వాళ్లు పడుతున్న కష్టానికీ, చేస్తున్న కృషికీ ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలియక లింగర్తి అవస్థపడిపోతున్నాడు!

సన్మాన సభరోజు రానే వచ్చింది. సాయం కాలం ఆరుగంటలకల్లా ఉత్సాహంవున్న ప్రజలు పిల్లా పెద్దతో వచ్చి మైదానంలో కూచున్నారు. అంతకుముందే లింగర్తి కుటుంబంతో వచ్చి, ముందు వరసలో కూచుని అందరికీ దండాల మీద దండాలు పెడుతున్నాడు. కమిటీ మెంబర్లు - వాళ్లలో వాళ్లకి తేడాలు, గొడవలూ వచ్చి, కని పించడం మానేశారు. శంకరం కూడా కనిపిం చలేదు.

ఆరు, ఆరున్నర - ఆరున్నర, ఏడూ అవు తోంది టైము. ముఖ్య అతిథి రాలేదు; ఉన్న ఒక్క మైకుకీ నోరు పెగలడం లేదు. ఏడుగంటల తర్వాత ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య, శంక రం ముఖ్య అతిథితో వచ్చాడు. వేదికమీద ఉన్న వాళ్లు, ముందువరసలోని కొందరూ పోరగాపోరగా వేదికమీద రెండు గుడ్డిదీపాలు నీరసంగా వెలి గాయి. "మైకు పనిచెయ్యకపోయినా పర్వాలేదు. నాకంఠం గట్టిది" అని ముఖ్యఅతిథి పెద్ద గొంతుతో గంభీరంగా ఎన్నికల ఉపన్యాసంలాంటి ఉపన్యాసం చేశాడు. లింగర్తి రచనలు అపూర్వం అన్నాడు. ఒక్కొక్క రచనా ఆణిముత్యం, పుష్యరాగం, నవరత్నం అన్నాడు. ఇలాంటి రచయితకి పద్మశ్రీ ఇవ్వాలన్నాడు; జ్ఞానపీఠ్ అవార్డు ఇవ్వ మని తాను కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా సిఫార్సు చేస్తానన్నాడు. నోబెల్ ప్రైజ్ రావడానికి ఊరం తా కృషిచెయ్యాలన్నాడు. ఇలాంటి మాటలే ఇంకా చాలా చాలా ఉపన్యసించాడు. తను చప్పట్లు కొడు తున్నాడు, జనం చేత కొట్టిస్తున్నాడు.

"సావనీరు విడుదల చెయ్యాలి. ఇవ్వండి" అన్నాడు ముఖ్య అతిథి. పాతరిబ్బను కట్టిన ఒక అట్టని తెచ్చి ఆయన చేతిలో పెట్టాడు. సావనీరు కమిటీ అధ్యక్షుడు - ముఖ్య అతిథి చెవిలో ఏదో ఊది. "సావనీరు ప్రింటులో వుంది. ఐనంతవరకూ ఈ శుభసందర్భంలో విడుదల చేస్తున్నాను" అన్నాడు ము.అ. జనంలో చప్పట్లు బాగా పడ్డాయి. వాళ్లు ఎందుకలా కొట్టారో అర్థమైన వాళ్లకి అర్థ

మైంది.

లింగర్తికి సత్కారం ఆరంభమైంది. ఒక చిన్నదండవి ఆయన మెడలో వేశారు - ఎ.బి. గావంచా పైజాలో వున్న ఒక గుడ్డని శాలువాగా కప్పారు. 'చంద్రుడికో నూలుపోగు' అన్నాడు కార్యదర్శి. లింగర్తి ఉపన్యాసానికి ముందు తాను మాట్లాడాలని, మైకు ముందునించుని, చెప్పారు కార్యదర్శి.

"ఒక గొప్ప రచయితకీ మహామనిషికీ సన్మానం జరపాలనుకుంటే, ఎవరూ కలిసిరాలేదు. లింగర్తి మనవూరి వ్యక్తి. ఇదే ఆయన అమెరికాలోనే, ఆస్ట్రేలియాలోనే వుండివుంటే అక్కడివాళ్లు బ్రహ్మరథం పట్టేవారు. ఎంతో ఘనంగా జరుపుదాం అనుకున్న ఈ సన్మానం, పేదవానికి అన్నదానం చేసినట్టయిపోతుంది. విరాళాలు కొందరు పెద్దలు ఇచ్చారు. కొందరు ఇస్తాం అన్నారు. కాని ఖర్చులు అనేకం. ఇవాళ లింగర్తికి పెద్దపర్సు ఘనంగా బహూకరించాలనుకున్నాం. కాని. చిన్న ఖాళీపర్సు కొనడానికి కూడా డబ్బు లేకుండా పోయిందని చెప్పడానికి చాలా సిగ్గుపడుతున్నాను. ఇంకా ఎన్నో ఖర్చులున్నాయి. ఇక్కడికి విచ్చేసిన ప్రేక్షకులంతా కూడా ఎంతో కొంత ధనసహాయంచేస్తేనేగాని, ఈ సభగట్టెక్కదు. దయచేసి మీమీ వీలునుబట్టి చందాలు అందజేయవలసిందిగా కొరుతున్నాను." అని కాగితం తీసి వ్రాయసాగాడు. ముఖ్యఅతిథిలేచి "నా వి నూటపదహార్లు. ఐతే ప్రస్తుతం నాదగ్గర కాష్‌లేదు. తర్వాత అందజేస్తాను. ప్రకటించండి" అన్నాడు. కార్యదర్శి రాసుకుంటూ ప్రకటించాడు. అక్కడా అక్కడావున్న మొహమాటస్తులైన పెద్దలు కూడా కొందరు అలాగే, అర్ధనూటపదహార్లనీ, పావునూటపదహార్లనీ, పదహార్లనీ ప్రకటనలు చదివించారు. "ప్రకటనలు కాదు ముఖ్యం. రొక్కంగా కావాలి. ఇప్పుడు ఎంతో కొంత రొక్కం ముట్టకపోతే, సభ పరిసమాప్తం కాదు. మైకులవాళ్ళకీ, లైట్లవాళ్లకీ - ఇంకా చాలామందికి డబ్బు ఇవ్వాలి. దయచేసి, మీకుతోచిన చందాలు ఎంతో కొంత - అందజెయ్యండి." అన్నాడు కార్యదర్శి. ఇద్దరు ముగ్గురు దిగ్గునలేచారు. "ఇద్దరు పెద్దలు ముందుకొస్తున్నారు - సంతోషం" అన్నాడు కార్యదర్శి. లేచిన ఆ ఇద్దరూ బయటికి వెళ్లిపోయారు. ఒకాయన లేచి, జేబులో చెయ్యిపెట్టాడు. "శరభేశ్వరరావు గారు జేబులో చెయ్యిపెడుతున్నారు. ఆయన చేతికి ఎముక లేదు" అన్నాడు కార్యదర్శి. శరభేశ్వరరావు జేబులోంచి రుమాలు తీసి, మొహం తుడుచుకుంటూ - నిటారుగా నిష్క్రమించాడు. "ఇంతమంది కూచునివున్నారు. పిల్లలు, పెద్దలు, స్త్రీలూ పురుషులూ, పేదాసాదా అంతా కూడా తమకు తోచిన సహాయం అందజెయ్యవలసిందిగా మరీమరీ అభ్యర్థిస్తున్నాను" అన్నాడు కార్యదర్శి. "ఇదేనా సహాయం" అని ఒకాయన కోపంగాలేచి వెళ్లిపోయాడు. అతనితో పాటే ఇంకొందరుకూడా వెళ్లారు. "ఇదేంటయ్యా! సభకి రమ్మని పిల్చి, ఇలా చందాలూ విరాళాలూ అడుక్కోడం ఎక్కడా చూడలేదు" అని ఒక ముసలాయన చిరాగ్గా బయల్దేరాడు.

ప్రేక్షకులు లేచి నడుస్తూనే వున్నారు....కార్యదర్శి అర్థిస్తూనే వున్నాడు. లింగర్తి ఆశగా ఆత్రుతగా ఎదురు చూస్తూనే వున్నాడు....!

# తెలుగు నాటక రంగం మీద ముగ్గురు పిచ్చోళ్లు

ఆంధ్రనాటక రంగస్థలం మీద చాలాకాలంగా ప్రదర్శింపబడే ప్రదర్శనలను, చాలాభాగం పౌరాణిక గాథలు మిగిలివని, చారిత్రాత్మక, సాంఘిక గాథలు, ఇందు సాంఘిక గాథలంటే, తక్కువగా ప్రదర్శింపబడేవి. బొబ్బిలియుద్ధం, ప్రతాపరుద్రీయం, ధరణికోట, జహ్వారీ మాయి సొరాబ్ రుస్తుం". అయినా! ప్రదర్శనకు, కష్టమైనది, శ్రేష్టమైనదిగా మెన్నుకోబడ్డ ప్రతాపరుద్రీయం నాటకంలో అతిముఖ్యమైన పాత్ర మంత్రి యుగంధరునిదని చెప్పాలి (ఇది చారిత్రాత్మక గాథ).

తెలుగు నాట, అలనాడు యుగంధర పాత్ర అభినయించటానికి సాహింపి నడుంగట్టి ఆ పాత్రను సమర్థవంతంగా నటించిన వారు ముఖ్యంగా ముగ్గురే, అంటే ముందు యుగంధర మంత్రిగాను, పిదప పిచ్చివానిగాను నటించవలసిన పాత్ర ఇది. ఆ ముగ్గురు ఎవరు? 1. మంజులూరు కృష్ణారావు గారు, 2. డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు గారు, 3. సింగరాజు నాగభూషణ రావు గారు (వీరు బాపట్ల హైస్కూలు అధ్యాపకులు) మంత్రి యుగంధరుని శ్రీమాత్యధర్మం, పట్టుదల యుక్తులేగాక, తానుచేపట్టిన ధార్మిక సాంస్కృతిక, నైతిక, మహోద్యమంతో స్ఫూర్తియుతుడై, యేతత్కార్యమున, విజయాన్ని, సాధించిన వ్యక్తి మంత్రి యుగంధరుడని చెప్పాలి.

మంజులూరి కృష్ణారావు గారు, ఈ పాత్రను ముందు మంత్రిగా నటించి, పిదప పిచ్చివానిగా నటించినప్పుడు ఆయనను చూచినవారు, నిజంగా పిచ్చోడేమోనని చాలా మంది భ్రమపడేవారు.

డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావు గారు నటించిన పిచ్చివాని వేషం చూచి, యుగంధరుడు రాజును విడిపించటానికి, నిజంగా పిచ్చివాడయాడు పాపం, అనుకునేవారు.

పోతే సింగరాజు నాగభూషణరావు గారు నటించిన, పిచ్చివాని నటనలో అధిక్యత ఏమిటంటే, పై ఇద్దరు పిచ్చివాళ్ల నటనను చూసి, సంగ్రహించిన నటనాకౌశల్యం, తన బుద్ధిబలంతో, ఆలోచించి, నటనాసైపుణ్యాన్ని రంగరించి ప్రదర్శించిన, నటనా చాతుర్యం ఆయనలో ఉన్న విశిష్టత అని చెప్పాలి.

పై ముగ్గురి ప్రదర్శనలు చూచాను, అంతే కాదు డాక్టర్ సుబ్బారావు గారు, సింగరాజు నాగభూషణరావు గారు నటించిన ప్రతాపరుద్రీయ నాటకాలలో ప్రతాపరుద్రుని దర్బారులో గాయకునిగా నటించాను, ఈ నాటకాలు ఆరోజులలో ముఖ్యంగా తెనాలి, బాపట్ల, గుంటూరు, విజయవాడ పట్టణాలలో ప్రసిద్ధి చెందాయి.

డాక్టర్ యస్ జైసింగ్.